**1st February 2022:**

Department of Public Administration of st. Ann's Degree college for women Conducted a Seminar on "Role of Self help groups in development of a Nation " on 1st February 2022. Sister Gisele, correspondent of the college graced the occasion as chief guest. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS & Miss. Y. ANASUYA DEVI, PO Unit-II of this college conducted the programme.











# పేదరిక నిర్మూలనకు.. పొదుపు సంఘాలు దోహదం:

## "సీనియర్ అధ్యాపకురాలు" ఇపియస్ భాగ్యలక్ష్మి

పేదరికాన్ని నిర్మూలించి, సంపదను సృష్టించడానికి పొదుపు సంఘాలు ఎంతగానో దోహద పడతాయని త ప్రభుత్వ పాలన శాస్త్ర సీనియర్ అధ్యాపకురాలు ఇపియస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగ ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించిన "అభివృద్ధిలో పొదుపు సంఘాల పాత్ర" అనే అంశం పై నిర్వహించిన సదస్సులో ఆమె అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ పొదుపు సంఘాల వల్ల మహిళా. సాధికారత సాధ్యపడుతోందని, కుటుంబ హింస తగ్గు తోందని అన్నారు. మహిళల ఆత్మ గౌరవానికి, స్వయం సాధికారతకు ఇవి దోహదపడుతున్నాయని అన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలన శాస్త్రం కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా మాట్లాడుతూ... మహిళల అభివృద్ధిలో పొదుపు సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇవి వీరిలో చైతన్యాన్ని పెంచుతున్నాయని, వారికి క్రమక్రమంగా రాజకీయ భాగస్వామ్యాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. సమానత్వ సాధనకు, ప్రజాస్వామ్యం విజయ వంతం కావడాన్ని పొదుపు సంఘాలు ఎంతో అవసరమని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న శాస్త్ర అధ్యాపకురాలు వై అనుసూయ దేవి మాట్లాడుతూ... ఈ పొదుపు సంఘాల ఉద్యమం బాంగ్లాదేశ్ లో ప్రారంభమైందని, ఈ సంఘాల అభి వృద్ధికి కృషి చేసినందుకు గాను "మహమ్మద్ యూనస్" కు నోబుల్ ప్రంబజ్ లభించిందని అన్నారు. భారత దేశం లో పొదుపు సంఘాలు భారత సామాజిక, ఆర్థిక, రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చాలని ఆమె అన్నారు. అనంతరం బి.ఎ. తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు పొదుపు సంఘాల పాత్రను చర్చించి, తమ అభిప్రాయాలను తెలియ చేసారు. ఒక సమస్యను పొదుపు సంఘాలలో ఎలా చర్చించి, పరిష్కరిస్తారో ప్రదర్శిం చూపారు. ఈ సదస్సులో పాల్గొన్న అధ్యాపకులను, విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అభినందించారు,

NEWS 99 DAILY న్యూస్ 99 NEWS 99 DAILY



ఈనాడు
epaper.eenadu.net

## పొదుపు విధానంతో అభివృద్ధి

సింధియా, న్యూస్‌టుడే : మహిళలు నిత్యం పొదుపు మంత్రం పాటిస్తే.. ఆ కుటుంబం అభివృద్ధిపథంలో దూసుకెళ్తుందని సెయింట్ ఆన్స్ కళాశాల సీనియర్ అధ్యాపకురాలు ఈఎమ్‌ఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం డిగ్రీ కళాశాలలో 'అభివృద్ధిలో పొదుపు పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె ప్రారంభ ఉపన్యాసం చేశారు. పాలనా శాస్త్రం అధ్యాపకురాలు వై.అనసూయదేవి, కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా మాట్లాడారు. అనంతరం పోటీలు నిర్వహించి... ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు.



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న సిస్టర్ గెసిల్లా

Date : 02/02/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

# పొదుపు సంఘాల పాత్రపై సదస్సు



**సదస్సులో మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి**

మల్కాపురం: పేదరికాన్ని నిర్మూలించేందుకు,సం పదను సృష్టించడానికి పొదుపు సంఘాలు దోహద పడతాయని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం పొదుపు సం ఘాల పాత్రపై సదస్సు నిర్వహించారు. కార్యక్ర మంలో ఆమె మాట్లాడుతూ పొదుపు సంఘాల వల్ల మహిళా సాధికారత సాధ్యపడుతుందన్నారు. కుటుంబ హింస తగ్గుతుందని చెప్పారు. మహిళ ఆత్మగౌరవానికి,స్వయం సాధికారతకు ఇవి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
Wed, 02 February 2022
https://epaper.sakshi.com/c/65976115

# పేదరిక నిర్మూలనకు పొదుపు సంఘాలు దోహదం



ములగాడ (విజయభాను న్యూస్) : పేదరికాన్ని నిర్మూలించి, సంపదను సృష్టించడానికి పొదుపు సంఘాలు ఎంతగానో దోహదపడతాయని ప్రభుత్వ పాలనా శాస్త్ర సీనియర్ అధ్యాపకురాలు ఇ.పి.యస్-భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ అన్స్ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'అభివృద్ధిలో పొదుపు సంఘాల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ... పొదుపు సంఘాల వల్ల మనం సాధికారత సాధ్యపడుతోందని అన్నారు. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్ల మాట్లాడుతూ - మహిళల అభివృద్ధిలో పొదుపు సంఘాలు కీలక పాత్ర పోస్తున్నాయని, వారిలో చైతన్యాన్ని పెంచుతున్నాయని, వారికి క్రమక్రమంగా రాజకీయ భాగస్వామ్యాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. సమావేశంలో గౌరవ అతిధగా పాల్గొన్న పాలనా శాస్త్ర అధ్యాపకు రాలు వై. అనసూయ దేవి మాట్లాడుతూ ఈ పొదుపు సంఘాల ఉద్యమం బంగ్లాదేశ్ లో ప్రారంభమైందని, అభివృద్ధికి కృషి చేసినందుకు గాను మహమ్మద్ యూనస్‌కు నోబుల్ ప్రైజ్ లభించిందనిఅన్నారు. ఈ సదస్సులో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు పొదుపు సంఘాలు దోహదం

**ప్రజాశక్తి -ములగాడ :** పేదరికాన్ని నిర్మూలనకు పొదుపు సంఘాలు ఎంతగానో దోహదపడతాయని ప్రభుత్వ పాలన శాస్త్రం సీనియర్ అధ్యాపకులు ఇపిఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో పాలన శాస్త్ర విభాగం ఆధ్వర్యాన 'అభివృద్ధిలో పొదుపు సంఘాల పాత్ర' అనే అంశంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ పొదుపు సంఘాల వల్ల మహిళల సాధికారిత సాధ్యపడుతుందన్నారు. కుటుంబ హింస తగ్గుతుందన్నారు. సిస్టర్ గేసిల్ల మాట్లాడుతూ, మహిళల అభివృద్ధిలో పొదుపు సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. అనంతరం బిఎ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు పొదుపు సంఘాల పాత్రపై చర్చించి, తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై.అనసూయాదేవి, ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ్ పాల్గొన్నారు.

## 3rd February 2022:

NSS cell , Andhra University conducted Online Training programme on RCCE for NSS programme officers of visakhapatnam District on 3rd February 2022. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS & Miss. Y. ANASUYA DEVI, PO Unit-II of this college Participated in the programme along with other officials.




bharathi vedula
RAMESH NSS PO
S v.krishna
G. Gowri Sankara Rao
Galaxy A12
Redmi
P.RAMESH KUMAR
Kishore
Suresh Kumar.PD
Kishore
Ujjwal Swaroop
Prof Haranath
V.kiran gjc hukumpeta
Galaxy A12


Anasuya Yeleswarapu
srinu
gjc hukumpeta
G. Gowri Sankara Ra
Redmi
Galaxy A12




Close
Participants (33)
Search
Anasuya Yeleswarapu (me)
Kishore (Host)
Bhagya Lakshmi (Co-host)
PR
Prof Ramachandra R... (Co-host)
J
Jones (Co-host)
PH
Prof Haranath (Co-host)
US
Ujjwal Swaroop (Co-host)
VARUN KUMAR VEE... (Co-host)







## కోవిడ్ -19 పై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి:

## యూనిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ వి కిషోర్ కుమార్



కోవిడ్ -19 పై అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆ విధంగా జాతీయ సేవా పథకం ప్రజలలో అవగాహన కల్గించాలని యూనిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్ మెంట్ కన్సల్టెంట్ వి. కిషోర్ కుమార్ అన్నారు. రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ (ఆర్.సి.సి.ఇ) ప్రాజెక్టు పై విశాఖ జిల్లా లోని జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులకు ఆన్లైన్ ద్వారా ఆయన శిక్షణను ఇస్తూ- ప్రతి ఒక్కరు మాస్కును సరైన పద్ధతిలో వాడాలని, చేతులను తరచూ శుభ్రంగా శానిటైజ్ చేసుకోవాలని, భౌతిక దూరాన్ని పాటించాలని, అనవసర ప్రయాణాలను రద్దు చేసుకోవాలని, తరచు తాకే వస్తువులను శుభ్రంగా ఉంచుకోవాలని, సాధ్యమైనంత వరకు బయట వండిన పదార్థాలను తినకూడదని, అంతా తప్పక వాక్సిన్ రెండు డోసులు వేయించు కోవాలని పిలుపు నిచ్చారు. ఈ సందేశాలను వాలంటీర్ల ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథక కో- ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ హరనాథ్ మాట్లాడుతూ... ఈ సంవత్సరం విశాఖసిటీలోని 20 కాలేజీలను, పాడేరు డివిజన్ లోని 15 కాలేజీలను కోవిడ్ పై ప్రచారానికి ఎంపిక చేసామని, 35 మంది ప్రోగ్రాం అధికారాలు, 350 మంది వాలంటీర్లుఈ ప్రచారాన్ని విజయవంతం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో యూనిసెఫ్ అధికారులు కుమారి మేరి జోన్స్, శ్రీ ప్రసాద్, శ్రీ వరుణ్, శ్రీ ఉజ్వల స్వరూప్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి జాతీయ సేవా పథక రాష్ట్ర ట్రైనింగ్ కో- ఆర్డినేటర్ డా పి. రామచంద్రరావు తదితరులు మాట్లాడారు.
అనంతరం జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులు యూనిసెఫ్ ప్రాజెక్ట్ పై చర్చలు జరిపారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న 35 మంది ప్రోగ్రాం అధికారులను, జాతీయ సేవా పథక సిబ్బందిని యూనిసెఫ్ అధికారులు అభినందించారు.






## 4th February 2022:

Dr. S. V. Krishna garu , Senior NSS Programme officer of MVR Degree college, Gajuwaka , Appreciated the activities of NSS Units of st. Ann's Degree on 4th February 2022 as a part of his visit to st. Ann's College.



# జాతీయ సేవా పథకం ప్రతీ విద్యాసంస్థకు ఆభరణం:

## ఎంవిఆర్ కళాశాల జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి డా ఎస్.వి. కృష్ణ




జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్) ప్రతీ కళాశాలకు ఆభరణం వంటిదని, దాని పట్ల అంతా దృష్టి పెట్టాలని ఎంవిఆర్ కళాశాల జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి డా ఎస్.వి. కృష్ణ అన్నారు. మల్కాపురం స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల లోని జాతీయ సేవా పథక యూనిట్స్ ను శుక్రవారం ఆయన సందర్శించి, వాలంటీర్లకు అభినందనలు తెలియ జేసారు. వినూత్న కార్యక్రమాలతో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథక యూనిట్లు అద్భుతంగా పని చేస్తున్నాయని ప్రశంసించారు. ఈ సందర్భంగా డా. కృష్ణ ను జాతీయ సేవాపథకం జిల్లా ప్రాగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి శాలువాతో, జ్ఞాపికతో సత్కరించారు. పారిశ్రామిక ప్రాంతం గర్వించే అధ్యాపకులు డా. కృష్ణ అని భాగ్యలక్ష్మి అన్నారు. కార్యక్రమంలో ఎం.వి. ఆర్. కళాశాల యూనిట్ -2 ప్రోగ్రాం అధికారి ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,



# సేవే ఆభరణం



**భాగ్యలక్ష్మికి జ్ఞాపిక ఇస్తున్న డాక్టర్ ఎస్.వి.కృష్ణ**

మల్కాపురం: మనం చేసే సేవలే మంచి గుర్తింపు తెస్తాయని.. అలాగే జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఏ కళాశాలకైనా ఆభరణంగా నిలుస్తుందని ఎన్ఎస్ఎస్ సీనియర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్.వి.కృష్ణ అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్‌ను శుక్రవారం ఆయన సందర్శించారు. వలంటీర్లతో మాట్లాడారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ చేపడుతున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని ఆయన అభినందించారు. యూనిట్‌ను క్రమశిక్షణతో నడుపుతున్న ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మిని ఆయన సత్కరించారు.

సాక్షి Sat, 05 February 2022
https://epaper.sakshi.com/c/660436

విజయభాను
45వ వార్షికోత్సవం
విశాఖపట్నం, శనివారం 05-02-2022 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 117 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# జాతీయ సేవా పథకం ప్రతి విద్యాసంస్థకు ఆభరణం




ములగాడ : (విజయభాను న్యూస్): జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్ ) ప్రతి కళాశాలకు ఆభరణం వంటిదని , దాని పట్ల అంత దృష్టి పెట్టాలని ఎం. వి. ఆర్. కళాశాల సీనియర్ జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్. వి. కృష్ణ అన్నారు . స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల లోని జాతీయ సేవా పథక యూనిట్స్ ను శుక్రవారం ఆయన సందర్శించి, వలంటీర్లకు అభినందనలు తెలియజేశారు. వినూత్న కార్యక్రమాలతో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథక యూనిట్లు అద్భుతంగా పని చేస్తున్నాయని ప్రశంసించారు.ఈ సందర్భంగా కృష్ణ ను జాతీయ సేవాపథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి శాలువాతో సత్కరించారు. పారిశ్రామిక ప్రాంతం గర్వించదగ్గ అధ్యాపకులు డా. కృష్ణ అని భాగ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్. కళాశాల యూనిట్ - 2 ప్రోగ్రాం జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 6th February 2022:

NSS Units of st Ann's Degree college conducted a Seminar on "Impact of Covid" on 6th February 2022. Miss. E.PS. BHAGYA LAKSHMI, &Y. ANASUYA DEVI acted as the Resource persons. Peer leaders of NSS and RCCE project participated in the programme.







# కోవిడ్ కారణంగా ఆర్థిక ఇబ్బందులు అధికం:

కోవిడ్-19 వల్ల ప్రజలు ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని, చేతివృత్తులు నశించి పోయాయని, చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని, కొన్ని వేల మంది ఉద్యోగాలు కోల్పోయారని జాతీయ సేవా పథకం జిల్లా గ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆదివారం కోవిడ్ - 19 ప్రభావం" అనే అంశం పై ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ... కోవిడ్ కారణంగా సామాజిక దురాచారాలైన అంటరానితనం, మూఢ నమ్మకాలు నమ్మకాలు పెరిగాయని, ఆర్థికంగా ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగాయని, విద్యా వ్యవస్థ గాడి తప్పిందని, ఆరోగ్య సమస్యలు, అభద్రత పెరిగాయని అన్నారు. వీటిని పోగొట్టడానికి చాలా సమయం పడుతుందని, అందుకు జాతీయ సేవా పథక వాలంటీర్లు తీవ్ర కృషి చెయ్యాలని అన్నారు. సదస్సులో జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయా దేవి మాట్లాడుతూ...కోవిడ్ వల్ల కొన్ని సానుకూల అంశాలు కూడా సంభవించాయని అన్నారు. కోవిడ్ - పొదుపుగా ఉండటం నేర్పిందని, ఆరోగ్యకరమైన అలవాట్లు పెరిగాయని, శుచి-శుభ్రత అంతా పాటిస్తూ పాటించేలా చేసిందని అన్నారు.అధ్యాపకులు ఆన్లైన్ లో పాఠాలు చెప్పవలసి రావడం వల్ల అధ్యాపకుల సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందని, బోధనా పద్ధతులు మారాయని అన్నారు. ప్రజలలో స్వార్థం తగ్గి, అంతా సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టారని, ఇది హర్షించదగ్గ పరిణామమని అన్నారు. అనంతరం సదస్సులో విద్యార్థినీలు, జాతీయ సేవా పథక వాలంటీర్లు కావిడ్ తెచ్చిన నష్టం పై, కోవిడ్ ను నివారించడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చ జరిపారు. ఈ అవగాహనతో క్షేత్ర స్థాయిలో యూనిసెఫ్ సౌజన్యంతో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని పీర్ లీడర్లు తెలియ జేసారు. సదస్సులో పాల్గొన్న వారందరిని ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అభినందించారు. వాలంటీర్లు క్షేత్ర స్థాయి లో పని చేసి ప్రజలకు కోవిడ్ పై అవగాహన కలిగించాలని అన్నారు.

**ప్రసంగిస్తున్న అధ్యాపకులు -- ఇపీఎస్ భాగ్యలక్ష్మి, అనసూయ దేవి**







మాట్లాడుతున్న భాగ్యలక్ష్మి

# కోవిడ్‌తో ఆర్థిక వ్యవస్థ మందగమనం

మల్కాపురం: కోవిడ్-19 వల్ల ప్రజలు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం కోవిడ్-19 ప్రభావం అనే అంశంపై సదస్సు జరిగింది. కోవిడ్ వల్ల సామాజిక దురాచారాలైన అంటరానితనం, మూఢ నమ్మకాలు పెరిగాయని, ఆర్థిక వ్యవస్థ మందగించిందన్నారు.విద్యా వ్యవస్థ గాడి తప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
Mon, 07 February 2022
https://epaper.sakshi.com/c/66086985

పాల్గొన్నారు.

# కళాశాలలో కోవిడ్‌పై సదస్సు

ప్రజాశక్తి -ములగాడ:కోవిడ్‌తో ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఏపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెంటెన్స్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కోవిడ్ 19 ప్రభావంపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడుతూ, కోవిడ్‌తో ఎంతో మంది ఉద్యోగాలు కోల్పోయారన్నారు. ఆదాయాలు తగ్గి ఖర్చులు పెరిగాయని తెలిపారు. జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి దేవి మాట్లాడుతూ, కోవిడ్‌తో ఆరోగ్య కరమైన అలవాట్లు పెరిగాయని తెలిపారు.అనంతరం విద్యార్థులతో కోవిడ్ నివారించడానికి చర్చలు జరిపారు. ఈ సదస్సు లో పాల్గొన్న వారిని ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ్ అభినందించారు.

ప్రజాశక్తి
Mon, 07 February 2022
epaper.prajasakti.com/c/66087192

## 7th February 2022:

NSS Units of st Ann's Degree college conducted a Training to Peer Leaders on RCCE on 7th February 2022.









unicef
ANDHRA UNIVERSITY
NATIONAL SERVICE SCHEME
In association with
UNICEF, Hyderabad


unicef
ANDHRA UNIVERSITY
NATIONAL SERVICE SCHEME
In association with
UNICEF, Hyderabad
SACL25
SACL15





# ప్రతి ఒక్కరు కోవిడ్ వాక్సిన్ వేయించుకోవాలి:

## ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి

**ప్రతి ఒక్కరు కోవిడ్ వాక్సిన్ రెండు డోసులు వేయించు కోవాలని. దూర ప్రయాణాలు చేయకూడదని. సాధ్యమైనంత వరకు బయట ఆహారాన్ని తీసుకోరాదని జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు.**

స్థానిక మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం యూనిసెఫ్ సౌజన్యంతో చేపట్టిన రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటి ఎంగేజిమెంట్(అర్. సీ.సీ.ఇ) శిక్షణ కార్యక్రమంలో ప్రధాన వక్తగా మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు చేతులను తరచగా శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, మాస్క్ ను సరైన పద్ధతిలో వాడాలని. భౌతిక దూరాన్ని పాటించాలని. ఎవరికీ కరచాలనం ఇవ్వవద్దని - దూరం నుండీ నమస్కరించాలని అన్నారు. సిగరెట్లు. బీడీలు(ధూమపానం) వాడరాదని. రోడ్డుపై ఉమ్మ రాదని అన్నారు. మంచి నీళ్ళను కాచుకు తాగాలని, వేడి పదార్థాలను తినాలని.భయపెట్టే సమాచారాల జోలికి వెళ్ళవద్దని హితవు చెప్పారు.

కార్యక్రమానికి అత్యక్షత వహించిన. జాతీయ సేవా పథక సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయాదేవి మాట్లాడుతూ... సినిమా హాల్ కి వెళ్ళకూడదని, ఎవరింటికైనా వెళ్ళడాన్ని తగ్గించు కోవాలని. అన్నారు.వదంతులు వ్యాప్తి చెయ్యకూడదని, అవసరమైన వారికి ధైర్యాన్ని ఇస్తూ కౌన్సిలింగ్ జరపాలని అన్నారు. సమావేశంలో (ఆర్.సి.సి.ఇ) ప్రాజెక్టు పీర్ లీడర్లు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేసారు. నవ్య. లావణ్య. ఆశ. అలేఖ్య. వసంత. త్రివేణి. కామేశ్వరి. తనూష. సిరి మరియు బేగం ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరందరిని కళాశాల ప్రిన్సిపాల్ డా సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు,







"విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న-జాతీయ సేవా పథక సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయాదేవి,,

# అజాగ్రత తో కోవిడ్ వ్యాప్తి



**వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్న భాగ్యలక్ష్మి**

మల్కాపురం: వ్యాక్సిన్ వేసుకున్నాం కోవిడ్ మనల్ని ఏమీ చేయదులే అన్న ధీమా తగదని, అజాగ్రత్తగా ఉంటే వైరస్ విజృంభించే అవకాశం ఉందని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు.మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యూనిసెఫ్ సౌజన్యంతో రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ పై సోమవారం సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కంటికి కనిపించని వైరస్ పట్ల మనిషి నిర్లక్ష్యంగా ఉంటే ఆ మనిషినే భూమి మీద లేకుండా చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Tue, 08 February 2022
https://epaper.sakshi.com/c/66102369

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# ప్రతి ఒక్కరు కోవిడ్ వాక్సిన్ వేయించుకోవాలి

▸▸ జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి





**ములగాడ. న్యూస్99. ఫిబ్రవరి07:**

ప్రతి ఒక్కరు కోవిడ్ వాక్సిన్ రెండు డోసులు వేయించు కోవాలని. దూర ప్రయాణాలు చేయకూడదని. సాధ్యమైనంత వరకు బయట ఆహారాన్ని తీసుకోరాదని జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం యూనిసెఫ్ సౌజన్యంతో చేపట్టిన రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ ఎంగేజిమెంట్(అర్. సీ.సీ.ఇ) శిక్షణ కార్యక్రమంలో ప్రధాన వక్తగా మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు చేతులను తరచగా శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని, మాస్క్ ను సరైన పద్ధతిలో వాడాలని. భౌతిక దూరాన్ని పాటించాలని. ఎవరికీ కరచాలనం ఇవ్వవద్దని - దూరం నుండీ నమస్కరించాలని అన్నారు. సిగరెట్లు. బీడీలు(ధూమపానం) వాడరాదని. రోడ్డుపై ఉమ్మ రాదని అన్నారు. మంచి నీళ్ళను కాచుకు తాగాలని, వేడి పదార్థాలను తినాలని. భయపెట్టే సమాచారాల జోలికి వెళ్ళవద్దని హితవు చెప్పారు. కార్యక్రమానికి అత్యక్షత వహించిన. జాతీయ సేవా పథక సీనియర్ ప్రోగ్రాం అధికారి వై అనసూయాదేవి మాట్లాడుతూ... సినిమా హాల్ కి వెళ్ళకూడదని, ఎవరింటికైనా వెళ్ళడాన్ని తగ్గించు కోవాలని. అన్నారు.వదంతులు వ్యాప్తి చెయ్యకూడదని, అవసరమైన వారికి ధైర్యాన్ని ఇస్తూ కౌన్సిలింగ్ జరపాలని అన్నారు. సమావేశంలో (ఆర్.సి.సి.ఇ) ప్రాజెక్టు పీర్ లీడర్లు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేసారు. నవ్య. లావణ్య. ఆశ. అలేఖ్య. వసంత. త్రివేణి. కామేశ్వరి. తనూష. సిరి మరియు బేగం ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరందరిని ప్రిన్సిపాల్ డా సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు,

ABN
ఆంధ్రజ్యోతి

## ప్రతి ఒక్కరూ కొవిడ్ నిబంధనలు పాటించాలి



**మల్కాపురం:** ప్రతి ఒక్కరూ కొవిడ్ నిబంధనలను పాటించాలని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఈపీఎస్ భాగ్యలక్ష్మి సూచించారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యునిసెఫ్ సౌజన్యంతో సోమవారం చేపట్టిన రిస్క్ కమ్యూనికేషన్ అండ్ కమ్యూనిటీ ఎంగేజిమెంట్ శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కొవిడ్ వ్యాక్సిన్ రెండు డోసులు వేయించుకోవాలని ఆమె సూచించారు. చేతులను నిత్యం శుభ్రం చేసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అనసూయదేవి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమకుమారి తదితరులు పాల్గొన్నారు.

Date : 08/02/2022 EditionName : Visakhapatnam_West PageNo : 6

## 12th & 13th February 2022:

st Ann's Degree college NSS volunteers Conducted Awareness campaign on covid -19. Principal & Pos congratulated to all the volunteers who participated in the programme.






HINI
ENTS
ES SERVICE
unicef
ANDHRA UNIVERSITY
NATIONAL SERVICE SCHEME
In association with
UNICEF, Hyderabad
UNICEF Partnership Project
"Engagement of NSS in
Andhra Pradesh for Risk
Communication and Community
Engagement (RCCE)"
ST.ANN'S DEGREE COLLEGE FOR WOMEN









# వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలి:

## ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకొని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి అన్నారు. ఆదివారం స్థానిక పారిశ్రామిక ప్రాంతంలో కోవిడ్ పై అవగాహన కలిగిస్తున్న జాతీయ సేవా పథక వాలంటీర్లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ...వ్యాధి నిరోధక శక్తిని పెంచుకొంటే ఏ వ్యాధినైనా నివారించగలమని అన్నారు. కోవిడ్ రాకుండా వుండడానికి కొంత కాలం దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, విందులు- వినోదాలకు, జాతరలకు, పరసలకు, ఎక్కువ మంది గుమిగూడే ఉత్సవాలకు దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం వాలంటీర్లతో కలిసి ఇంటింటి ప్రచారం లో పాల్గొన్నారు. వీరందరినీ జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అభినందించారు. జిల్లా వ్యాప్తంగా- నగరంలోను, పాడేరు రెవెన్యూ డివిజన్ లోని 11 మండలాలలోను జాతీయ సేవా పథక వాలంటీర్లు కోవిడ్ పై చక్కని ప్రచారాన్ని చేసి, ప్రజలను చైతన్య పరుస్తున్నారని, వారంతా అభినందనీయులని అన్నారు,







కొవిడ్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా జాతీయ సేవా పథక వాలంటీర్లు

# పారిశ్రామిక ప్రాంతం లో కోవిడ్ టీకాపై వలంటీర్లు సర్వే




ములగాడ : (విజయభాను న్యూస్) : సెయింట్ ఆన్స్ డిగ్రీ కాలేజీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కోవిడ్ టీకా పై పారిశ్రామిక ప్రాంతం లో వలంటీర్లు శనివారం సర్వే నిర్వహించారు. పదమూడు సంవత్సరాలలోపు పిల్లలకు టీకా వెయ్యలేదనీ, 30% ప్రజలు రెండవ డోసు వేయించుకోలేదనీ సర్వే లో వెల్లడైంది. వలంటీర్లు టీకాపై ప్రజల్లో వున్న అపోహలను తొలగించారు.వారు టీకా వేయించుకొనేలా ప్రజలను సిద్ధం చేసారు. టీకా వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, కోవిడ్ వ్యాప్తి తగ్గుతుందని వలంటీర్లు ప్రచారం చేసారు.వీరిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి , సర్వే టీం ఇన్చార్జి మరియు సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయ దేవి అభినందించారు.

## క్లుప్తంగా...

### కోవిడ్ టీకాపై సర్వే



**టీకా వల్ల ప్రయోజనాలను వివరిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు**

మల్కాపురం: ప్రతి ఒక్కరూ కోవిడ్ టీకా రెండు డోసులు తీసుకోవాలని, అదే శ్రీరామ రక్ష అని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పారిశ్రామిక ప్రాంతంలోని పలు ప్రాంతాలలో ఇంటింటికీ వెళ్లి టీకాపై సర్వే చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 60 ఏళ్లు పైబడిన వారు తప్పక కోవిడ్ మూడో డోస్ తీసుకోవాలని, టీకాపై ఎలాంటి అపోహలు వద్దన్నారు. కార్యక్రమంలో వలంటీర్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 13 February 2022
https://epaper.sakshi.com/c/66207781

# సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో...

## "కోవిడ్ టీకా పై సర్వే"







విశాఖ పారిశ్రామిక ప్రాంతం లో స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శనివారం కోవిడ్ టీకా పై కళాశాల వాలంటీర్లు శనివారం సర్వే నిర్వహించారు. పదమూడు సంవత్సరాలలోపు పిల్లలకు టీకా వెయ్యలేదనీ, 30% శాతం ప్రజలు రెండవ డోసు వేయించుకోలేదనీ సర్వే లో వెల్లడైంది. వాలంటీర్లు టీకాపై ప్రజల్లో వున్న అపోహలను తొలగించారు. వారు టీకా వేయించుకొనెలా ప్రజలను సిద్ధం చేసారు. టీకా వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని. కోవిడ్ వ్యాప్తి తగ్గుతుందని వాలంటీర్లు ప్రచారం చేసారు. వీరిని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి,సర్వే టీం ఇన్చార్జి మరియు సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయ దేవి అభినందించారు.













## 14th February 2022:

NSS volunteers along with other students of St. Ann's college Salute to our brave Pulwama great Soldiers.





## 18th February 2022:

NSS ETI , Andhra University for visakhapatnam conducted a Training of Trainers on RCCE conducted for visakhapatnam programme officers at Academic Staff College , AU on 18th February 2022. Dr. Ramachandra Rao garu conducted the programme. NSS officials and UNICEF officials participated in the programme. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS acted as Resource person & Y.Anasuya Devi participated as participant .




UGC - HUMAN RESOURCE DEVELOPMENT CENTRE
WELCOMES YOU
ANDHRA UNIVERSITY
NATIONAL SERVICE SCHEME
EMPANELLED TRAINING INSTITUTE (ETI)
In association With
UNICEF, Hyderabad




EXPERIENCE IS A DIFFERENT TEACHER. HE GIVES THE TEST FIRST AND THEN THE LESSONS.


unicef
ANDHRA UNIVERSITY
NATIONAL SERVICE SCHEME
EMPANELLED TRAINING INSTITUTE (ETI)
In association With
UNICEF, Hyderabad
DISTRICT LEVEL TRAINING FOR NSS PROGRAMME
OFFICERS
On
UNICEF Partnership Project
of NSS In Andhra Pradesh for Risk Communication and Community Engagement (RCCE)






## జాతీయ సేవా పథక (ఎన్.ఎస్.ఎస్) ప్రోగ్రాం అధికారులు

# భాగ్యలక్ష్మి - అనసూయా దేవి లకు అభినందనలు:

రిస్క్ మేనేజ్ మెంట్ అండ్ కమ్యూనికేషన్ ఎంగేజ్ ప్రాజెక్టు శిక్షణ కార్యక్రమాలలో పారిశ్రామిక  ప్రాంతం నుండి జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి లు పాల్గొని పలువురి అభినందనలు  అందుకున్నారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్టు కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంలో వీరు కీలక పాత్ర పోషించారు. వీరిని కార్యక్రమ నిర్వాహకులు, ఇ.టి.ఐ. శిక్షణా కేంద్ర సమన్వయ కర్త. డా పి రామచంద్రరావు, జాతీయ సేవా పథక ప్రోగ్రాం  కో- ఆర్టికల్ డా ఎస్ హరనాధ్. యూనిసెఫ్ ప్రతినిధి మిస్ మేరే జోన్స్ ప్రత్యేకంగా అభినందించారు,







# సామాజిక సమస్యలను విద్యాలయాలు పరిష్కరించాలి

**ఏయూ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త**



సామాజిక సమస్యల పరిష్కారానికి ప్రజలను చైతన్యవంతం చేయ్యడానికి విద్యాలయాలు కృషి చేయ్యాలని ఆంధ్రవిశ్వవిద్యాలయాలు కృషి చేయ్యాలని ఆంధ్రా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. స్థానిక ఆంధ్ర విశ్వవిద్యాలయ హెచ్ఆర్ డి ఎకడమిక్ స్టాఫ్ కాలేజీలో ఏయూ జాతీయసేవా పథక ఎంప్యానల్డ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ జిల్లాలోని జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులకు శుక్రవారం నిర్వహించిన ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టిఒటి) కార్యక్రమాలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ అనేక సామాజిక కార్యక్రమాలలో ప్రోగ్రాం అధికారులు ప్రజలను భాగస్వామ్యం చెయ్యాలని అన్నారు. గ్రామాలు అనేక సమస్యలతో సతమవుతున్నా కారణంగా ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారని దీనివల్ల మురికివాడలు పెరుగుతున్నాయని అంటువ్యాధులు పేదరికానికి, అపరిశుభ్రతను నిలయాలుగా మారాయని అన్నారు. వీటన్నిటిపై ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లు అవగాహన పెంచుకొని కోవిడ వంటి వ్యాధులపై పోరాడాలని అన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షణా కార్యక్రమానికి జాతీయ సేవా పథక ఇ.టి.ఐ. ట్రైనింగ్ కోఆర్డినేటర్ డా.పి.రామచంద్రరావు అధ్యక్షత వహించారు. శిక్షణా కార్యక్రమంలో నేర్చుకొన్న అంశాలను ప్రోగ్రాం అధికారులు వలంటీర్లకు చెప్పాలని సమాజంలో అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎకడమిక్ స్టాఫ్ కాలేజీ డైరెక్టర్ ఆచార్య ఎస్ఎడీ పాల్ జాతీయ సేవా పథక కోఆర్డినేటర్ డా.ఎస్.హరనాథ్, విశ్రాంత సోషల్ వర్క్ ఆచార్యులు విశ్రాంత ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య పిఎస్ దీక్షిత్, యూనిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్‌మెంట్ కన్సల్టెంట్ మేరి జోన్స్ జిల్లా కోఆర్డినేటర్ ఎం ప్రసాద్ జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఐపియస్ భాగ్యలక్ష్మి, జిల్లా నలుమూలలనుంచి వచ్చిన 50మంది ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కోవిడ్ పై ఎం ప్రసాద్ బాల్యవివాహాలపై ఆచార్య దీక్షిత్, పౌష్టికాహారంపై సోనీ వాష్, రొటీన్ ఇమ్యూనైజేషన్ పై మేరీ జోన్స్ కార్యచరణ ప్రణాళిక పై డా.పి.రామచంద్రరావు, నివేదిక, ఉజ్వల స్వరూప్, కేశవరావు, చంటి, విజయలక్ష్మి, సఫియా బేగం కార్యక్రమం విజయవంతం కావడానికి సహకారాన్ని అందించారు.

Sat, 19 February 2022
https://epaper.vaartha.com/c/66329796

# సామాజిక సమస్యలకు పరిష్కారాలు చూపాలి

ఏయూ క్యాంపస్ (విశాఖ తూర్పు): సామాజిక సమస్యలకు పరిష్కారాలు చూపే బాధ్యత విశ్వవిద్యాలయాలు తీసుకోవాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ సూచించారు. ఏయూ హెచ్ఆర్‌డీసీ కేంద్రంలో జాతీయ సేవా పథకం ఎంప్యానల్డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, యునిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ జిల్లా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులకు శుక్రవారం నిర్వహించిన శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామాలు అనేక సమస్యలతో సతమతమవుతున్నందున ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారన్నారు. దీని ఫలితంగా మురికివాడలు పెరుగుతున్నాయని, అంటువ్యాధులు ప్రబలడం, పేదరికం పెరుగుతుందన్నారు. వీటిపై ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లు అవగాహన పెంచుకోవాలని సూచించారు. శిక్షణ సమన్వయకర్త డాక్టర్ పి.రామచంద్రరావు మాట్లాడుతూ ప్రోగ్రాం అధికారులు నేర్చుకున్న అంశాలను వలంటీర్లకు చేరవేయాలని, తద్వారా సమాజానికి అందుతాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఆర్‌డీసీ సెంటర్ సంచాలకులు ఆచార్య ఎన్.ఎ.డి పాల్, జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ ఎస్.హరనాథ్, విశ్రాంత సోషల్ వర్క్ విభాగం ఆచార్యులు పి.ఎస్ దీక్షిత్, యునిసెఫ్ కమ్యూనికేషన్ ఫర్ డెవలప్‌మెంట్ కన్సల్టెంట్ మేరి జోన్స్, జిల్లా కో ఆర్డినేటర్ ఎం.ప్రసాద్, జాతీయ సేవ పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



**సమావేశంలో ప్రసంగిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్**

సాక్షి Sat, 19 February 2022
https://epaper.sakshi.com/c/66329300

# ఎన్ఎస్ఎస్ అధికారులకు సన్మానం



శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

**మల్కాపురం:** రిస్క్ మేనేజ్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్ ఎంగేజ్‌మెంట్ ప్రాజెక్టు శిక్షణ కార్యక్రమాల్లో మల్కాపురం ప్రాంతానికి చెందిన ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి పాల్గొని పలువురి అభినందనలు అందుకున్నారు. ఈ ప్రాజెక్టు కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంలో వీరు కీలక పాత్రపోషించారు. ఈ సందర్భంగా అక్కడ పాల్గొన్న ఇ.టి.ఐ శిక్షణ కేంద్ర సమన్వయకర్త డాక్టర్.పి.రామచంద్రరావు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హరినాథ్, తదితరులు అభినందించారు.

సాక్షి Mon, 21 February 2022
https://epaper.sakshi.com/c/66368635

ఈనాడు
epaper.eenadu.net

## సామాజిక సమస్యల పరిష్కారానికి విద్యాలయాలు కృషి

**ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే:** సామాజిక సమస్యల పరిష్కారానికి, ప్రజలను చైతన్యవంతుల్ని చేయటానికి విద్యాలయాలు కృషి చేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. ఏయూ హెచ్.ఆర్.డి. అకడమిక్ స్టాఫ్ కాలేజ్‌లో ఎన్.ఎస్.ఎస్. ఎంప్యానల్డ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో పీవోలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రామాల్లో అనేక సమస్యలున్నాయని, అందువల్లనే ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారని, దీని వల్ల పట్టణాల్లో మురికివాడలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శిక్షణ సమన్వయకర్త డాక్టర్ రామచంద్రరావు అధ్యక్షత వహించారు. అకడమిక్ స్టాఫ్ కాలేజ్ డైరెక్టర్ ఆచార్య పాల్, ఎన్.ఎస్.ఎస్. సమన్వయకర్త డాక్టర్ హరినాథ్, విశ్రాంత సోషల్ వర్క్ ఆచార్యులు ఆచార్య దీక్షిత్, యూనిసెఫ్ ప్రతినిధి మేరీ జోన్స్, జిల్లా సమన్వయకర్త ఎం.ప్రసాద్, జిల్లా ప్రోగ్రామ్ అధికారిణి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Date : 19/02/2022
EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 06

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# ఎన్.ఎస్.ఎస్ అధికారులు భాగ్యలక్ష్మి, అనసూయా దేవిలకు అభినందనలు



**ములగాడ.న్యూస్99.ఫిబ్రవరి 21:**

రిస్క్ మేనేజ్ మెంట్ అండ్ కమ్యూనికేషన్ ఎంగేజ్ ప్రాజెక్టు శిక్షణ కార్యక్రమాలలో పారిశ్రామిక ప్రాంతం నుండి జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై. అనసూయా దేవి లు పాల్గొని పలువురి అభినందనలు అందుకున్నారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్టు కార్యాచరణ ప్రణాళికను రూపొందించడంలో వీరు కీలక పాత్ర పోషించారు. వీరిని కార్యక్రమ నిర్వాహకులు, ఇ.టి.ఐ. శిక్షణా కేంద్ర సమన్వయ కర్త. డా పి రామచంద్రరావు, జాతీయ సేవా పథక ప్రోగ్రాం కో- ఆర్టికల్ డా ఎస్ హరనాథ్. యూనిసెఫ్ ప్రతినిధి మిస్ మేరే జోన్స్ ప్రత్యేకంగా అభినందించారు,

**19th February 2022**:

NSS ETI , Andhra University conducted TOT on RCCE for Vizianagaram Programme officers at M. R. Degree college (A) , Vizianagaram on 19th February 2022. Dr. P. Ramachandra Rao garu conducted the programme. . Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS acted as Resource person.










unicef
ANDHRA UNIVERSITY
In association With


unicef
ANDHRA UNIVERSITY
NATIONAL SERVICE SCHEME
EMPANELLED TRAINING INSTITUTE (ETI)
In association With
UNICEF, Hyderabad
DISTRICT LEVEL TRAINING FOR NSS PROGRAMME
OFFICERS
On
UNICEF Partnership Project

RNI/APTEL/ No.2013/54371

అక్షరకెరటం

తెలుగు దినపత్రిక

# సామాజిక సమస్యలపై పోరాడాలి





విజయనగరం, ఫిబ్రవరి 19(అక్షరకెరటం): సమాజంలో ఎదురయ్యే సమస్యలపై పరిష్కారం చూపేదిశగా ఎన్ఎస్ఎస్ విభాగం ముందడుగు వేయాలని యునిసెఫ్ సి4డి రాష్ట్ర కన్సల్టెంట్ మేరీ జోన్స్ ఎన్ గోవర్ధన్ పిలుపునిచ్చారు. శనివారం ఎం.ఆర్. అటానమస్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం హెచ్ఆర్డి అకడమిక్ స్టాఫ్ కళాశాల ఎంపావర్డ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, యునిసెఫ్ సంయుక్తంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఎక్కువగా ఎదురయ్యే సమస్యలలో పౌష్టికాహార లోపం వల్లనే అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వాటిని ఎలా అధిగమించాలనే అంశంతోపాటు వాష్(వాటర్, శానిటేషన్, హైజీన్), రొటీన్ ఇమ్యూనైజేషన్ తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ జి. హిమబిందు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలంటే విద్యార్థులు, తల్లిదండ్రులలో అవగాహన పెంపొందించాలని కోరారు. మరో వక్త గిరిజన విశ్వవిద్యాలయం ఎవో డాక్టర్ ఎస్వీఎస్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వారి ప్రాంతాలలో ఏయే సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి వాటిలో ముఖ్యమైన వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. విశాఖపట్నం డిపివో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలకు దారితీసే పరిస్థితుల గురించి వివరించారు. ఎన్సిసి జిల్లా సమన్వయకర్త బి.రామకృష్ణ కోవిడ్ పరిస్థితులు, ప్రజల భాగస్వామ్యంతో ఎలా వాటిని ఎదుర్కొన్నారో వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం హెచ్ఆర్డి అకడమిక్ స్టాఫ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఎంపావర్డ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కోఆర్డినేటర్ డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను ప్రోగ్రాం అధికారులు వలంటీర్లకు వివరించి ప్రజలను భాగస్వాములను చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏయు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ హరనాథ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. ఎంఆర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.సాంబశివరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విభాగం సామాజిక సమస్యలపై మరింత దృష్టిసారించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఎం.శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామాల్లో సామాజిక సమస్యలకు పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# సాక్షి

## విజయనగరం

ఆదివారం । 20 । ఫిబ్రవరి । 2022


# సమస్యలకు పరిష్కారం చూపాలి




మాట్లాడుతున్న సీడబ్ల్యూసీ చైర్పర్సన్ హిమబిందు

- యునిసెఫ్ సీ4డీ కన్సల్టెంట్ గోవర్ధన్, సీడబ్ల్యూసీ చైర్పర్సన్ హిమబిందు

విజయనగరం అర్బన్: సమాజంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపే దిశగా ఎన్ఎస్ఎస్ విభాగం ముందడుగు వేయాలని యునిసెఫ్ సీ4డీ రాష్ట్ర కన్సల్టెంట్ మేరీ జోన్స్ ఎన్.గోవర్ధన్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎంఆర్ అటానమస్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం హెచ్ఆర్డీ అకడమిక్ స్టాఫ్ కళాశాల ఎంపానల్డ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, యూనిసెఫ్ సంయుక్తంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఎక్కువగా ఎదురయ్యే సమస్యలలో పౌష్టికాహార లోపం ఒకటన్నారు. వాటిని అధిగమించడంతో పాటు ఇమ్యునైజేషన్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యవక్తగా హాజరైన సీడబ్ల్యూసీ చైర్పర్సన్ జి.హిమబిందు మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలంటే విద్యార్థులు, తల్లిదండ్రులలో అవగాహన పెంపొందించాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏఓ. డాక్టర్ సూర్యనారాయణ, విశాఖ డీపీఓ భాగ్యలక్ష్మి, ఎన్సీసీ జిల్లా సమన్వయకర్త బి.రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ఎంపానల్డ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కో ఆర్డినేటర్ డాక్టర్ రామచంద్రరావు, ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ హరనాథ్, ఎంఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సాంబశివరావు, ఎన్ఎస్ఎస్ పీఓ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

15వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
విజయనగరం
ఆదివారం 20 ఫిబ్రవరి 2022 పేజీలు 3

# సామాజిక సమస్యలపై పోరాడాలి

## బాల్య వివాహాలను అరికట్టాలి
## యునిసెఫ్ సి4డి కన్సల్టెంట్ జోన్స్ ఎన్.గోవర్ధన్
## సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ జి.హిమబిందు




**విజయనగరం కలెక్టరేట్ (మేజర్ న్యూస్):**
సమాజంలో ఎదురయ్యే సమస్యలపై పరిష్కారం చూపేదిశగా ఎన్ఎస్ఎస్ విభాగం ముందడుగు వేయాలని యునిసెఫ్ సి4డి రాష్ట్ర కన్సల్టెంట్ మేరీ జోన్స్ ఎన్.గోవర్ధన్ పిలుపునిచ్చారు. శనివారం ఎం.ఆర్.అటానమస్ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయం హెచ్ఆర్డి అకడమిక్ స్టాఫ్ కళాశాల ఎంపానల్డ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, యునిసెఫ్ సంయుక్తంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఎక్కువగా ఎదురయ్యే సమస్యలలో పౌష్టికాహార లోపం వల్లనే అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వాటిని ఎలా అధిగమించాలనే అంశంతోపాటు వాష్‌వాటర్, అనీమియా, హైజీన్, రొటీన్ ఇమ్యూనైజేషన్ తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్ పర్సన్ జి.హిమబిందు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలంటే విద్యార్థులు, తల్లిదండ్రులలో అవగాహన పెంపొందించాలని కోరారు. మరో వక్త గిరిజన విశ్వవిద్యాలయం ఏఓ డాక్టర్ ఎన్వివి సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వారి ప్రాంతాలలో ఏయే సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి వాటిలో ముఖ్యమైన వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. విశాఖపట్నం డిపిఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలకు దారితీసే పరిస్థితుల గురించి వివరించారు. ఎస్వీబిసిసి జిల్లా సమన్వయకర్త వి.రామకృష్ణ కోవిడ్ పరిస్థితులు, ప్రజల భాగస్వామ్యంతో ఎలా వాటిని ఎదుర్కొన్నారో వివరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆంధ్రావిశ్వవిద్యాలయం హెచ్ఆర్డి అకడమిక్ స్టాఫ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఎంపానల్డ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కోఆర్డినేటర్ డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను ప్రోగ్రాం అధికారులు వాలంటీర్లకు వివరించి ప్రజలను భాగస్వాములను చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏయు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ హరనాథ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు. ఎంఆర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం.సాంబశివరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విభాగం సామాజిక సమస్యలపై మరింత దృష్టిసారించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఎం.శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామాల్లో సామాజిక సమస్యలకు పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net



# ఎన్‌ఎస్‌ఎస్ ముందడుగు వేయాలి

విజయనగరం అర్బన్/పట్టణం, న్యూస్‌టుడే: సమాజంలో ఎదురయ్యే సమస్యలపై పరిష్కారం చూపేదిశగా ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ముందడుగు వేయాలని యూనిసెఫ్ సి4డి రాష్ట్ర కన్సల్టెంట్ మేరీ జోన్స్ ఎస్ గోవర్ధన్ పిలుపునిచ్చారు. శనివారం ఎంఆర్ అటానమస్ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

Date : 20/02/2022
EditionName : ANDHRA PRADESH( VIZIANAGARAM )
PageNo : 04

## 23rd February 2022:

Department of Public Administration of st Ann's Degree college for women conducted a seminar on " Panchayat Raj and Democracy " on 23rd February 2022 for 3rd B. A. Students. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS & Miss. Y. ANASUYA DEVI, PO Unit-II of this college acted as Resource persons. Dr. Sister Prema Kumari, principal of st Ann's Degree college appreciated the organizers and participants.



RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# ప్రజల భాగస్వామ్యానికి పంచాయతీ రాజ్ వ్యవస్థ దోహదం

## ▸▸ సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి ఇ.పి.యస్. బాగ్యలక్ష్మి



**ములగాడ.న్యూస్99.ఫిబ్రవరి 23:** ప్రజల భాగస్వామ్యానికి. ప్రజా నాయకత్వానికి పంచ యతీ రాజ్ వ్యవస్థ ఎంతో దోహద పడుతుందని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి ఇ.పి.యస్. బాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం ఆధ్యర్యంలో బుధవారం నిర్వహించిన " పంచాయతీ రాజ్ వ్యవస్థ – ప్రజాస్వామ్యం అనే సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తు స్థానిక అవసరాలు సత్వరం తీరడానికి, స్థానిక వనరులు పంచాయతీ వ్యవస్థ సద్వినియోగం కావడానికి, అధికార వికేంద్రీకరణకు, ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రజలలో చైతన్యానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భారం తగ్గడానికి, గ్రామాల స్వయం సమృద్ధికి, అభివృద్ధి ఫలాలు అందరికీ అందడానికి పంచాయతీ వ్యవస్థలను బలోపేతం చేయాలని అన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన అధ్యాపకురాలు వై. అనసూయా దేవి మాట్లాడుతూ ... 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం పంచాయతీ రాజ్ వ్యవస్థలలో దేశవ్యాప్తంగా 3వ వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయబడ్డాయని, ఆంధ్ర ప్రదేశ్ లో అయితే 50% రిజర్వేషన్ మహిళలకు ఉందని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం స్థానిక సంస్థలలో వచ్చిన మార్పులపై, గ్రామ పాలనపై, పట్టణ పాలన పై, మండల వ్యవస్థ పై, పంచాలుతీల విధులపై స్థానిక సంస్థల ఆదాయ వనరులపై, స్థానిక సంస్థల పై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ పై చర్చ జరిగింది. విద్యార్థినులు ఉత్సాహంగా చర్చలో పాల్గొన్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ అభినందించారు,





# ప్రజల భాగస్వామ్యానికి పంచాయతీ రాజ్ వ్యవస్థ దోహదం:

## ఇ.పి.యస్. బాగ్యలక్ష్మి







ప్రజల భాగస్వామ్యానికి. ప్రజా నాయకత్వానికి పంచ యతీ రాజ్ వ్యవస్థ ఎంతో దోహద పడుతుందని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి ఇ.పి.యస్. బాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన " పంచాయతీ రాజ్ వ్యవస్థ - ప్రజాస్వామ్యం అనే సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తు స్థానిక అవసరాలు సత్వరం తీరడానికి, స్థానిక వనరులు పంచాయతీ వ్యవస్థ సద్వినియోగం కావడానికి, అధికార వికేంద్రీకరణకు, ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి ఎంతో అవసరమని అన్నారు. ప్రజలలో చైతన్యానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భారం తగ్గడానికి, గ్రామాల స్వయం సమృద్ధికి, అభివృద్ధి ఫలాలు అందరికీ అందడానికి పంచాయతీ వ్యవస్థలను బలోపేతం చేయాలని అన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన అధ్యాపకురాలు వై. అనసూయా దేవి మాట్లాడుతూ... 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం పంచాయతీ రాజ్ వ్యవస్థలలో దేశవ్యాప్తంగా 3వ వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయబడ్డాయని, ఆంధ్ర ప్రదేశ్ లో అయితే 50% రిజర్వేషన్ మహిళలకు ఉందని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం స్థానిక సంస్థలలో వచ్చిన మార్పులపై, గ్రామ పాలనపై, పట్టణ పాలన పై, మండల వ్యవస్థ పై, పంచాయితీల విధులపై స్థానిక సంస్థల ఆదాయ వనరులపై, స్థానిక సంస్థల పై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ పై చర్చ జరిగింది. విద్యార్థినులు ఉత్సాహంగా చర్చలో పాల్గొన్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ అభినందించారు,



# ప్రజల భాగస్వామ్యానికి పంచాయతీ రాజ్ వ్యవస్థ దోహదం



ములగాడ (విజయభాను న్యూస్) : ప్రజల భాగస్వామ్యానికి ,ప్రజా నాయకత్వానికి పంచాయతీ రాజ్ వ్యవస్థ ఎంతో దోహద పడుతుందని సెయింట్ అన్స్ కళాశాల ప్రభుత్వ పాలనా విభాగం అధిపతి ఇ.పి. యస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ అన్స్ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ పాలనా విభాగం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన " పంచాయతీ రాజ్ వ్యవస్థ - ప్రజాస్వామ్యం అనే సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగిస్తు- స్థానిక అవసరాలు సత్వరం తీరడానికి, స్థానిక వనరులు సద్వినియోగం కావడానికి , అధికార వికేంద్రీకరణకు, ప్రజాస్వామ్యం విజయవంతం కావడానికి పంచాయతీ వ్యవస్థ ఎంతో అవసరమని అన్నారు. ప్రజలలో చైతన్యానికి , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భారం తగ్గడానికి, గ్రమాల స్వయం సమృద్ధికి, అభివృద్ధి ఫలాలు అందరికీ అందడానికి పంచాయతీ వ్యవస్థలను బలోపేతం చేయాలని అన్నారు . సదస్సుకు అధ్యక్షత వహించిన అద్యాపకురాలు వై. అనసూయా దేవి మాట్లాడుతూ - 73, 74 రాజ్యంగ సవరణల 65. పంచయతీ రాజ్ వ్యవస్థలలో దేశ్యవ్యాప్తంగా 3వ వంతు సీట్ల మహిళలకు రిజర్వ్ చేయబడ్డాయని, ఆంధ్ర ప్రదేశ్ లో అయితే 50% రిజర్వేషన్ మహిళలకు ఉందని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం స్థానిక సంస్థలలో వచ్చిన మార్పులు , గ్రామ పాలన , స్థానికజి పట్టణ పాలన పై , మండల వ్యవస్థలపై , పంచాయితీ విదుల పై , స్వానిక సంస్థల ఆదాయ వనరులపై స్థానిక సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణపై చర్చ జరిగింది. విద్యార్థినులు ఉత్సాహంగాగా చర్చలో పాల్గొన్నారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ అభినందనలు తెలియజేసారు.

ఈనాడు
epaper.eenadu.net

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన

సింధియా, న్యూస్‌టుడే : దేశంలో గ్రామాల అభివృద్ధికి పంచాయ
వ్యవస్థ ఎంతో దోహదపడుతుందని జిల్లా ఎన్ఎస్ఎస్ పీవో ఈపీఎస్ భా
లక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల డిగ్రీ విద్యార్థుల
పంచాయతీ వ్యవస్థ, అమలు తీరుపై చేపట్టిన అవగాహనలో ఆమె ము
వక్తగా మాట్లాడారు. గ్రామీణ అభివృద్ధిలో పంచాయతీ నిధులు, కేంద్ర
మంజూరు చేసే నిధులు ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. పాలనశా
అధ్యాపకురాలు వై.అనసూయదేవి మాట్లాడుతూ డిగ్రీస్థాయిలోనే విద్యార్థు
పంచాయతీ, గ్రామీణ అభివృద్ధిలో పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నా
అనంతరం పలువురు వాలంటీర్లకు ప్రశంసాపత్రాలను అందజేశారు.



ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఎన్ఎస్ఎస్ పీవో భాగ్యలక్ష్మి

Date : 24/02/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03

## పంచాయతీరాజ్ వ్యవస్థపై సదస్సు



**సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇస్తున్న అతిథులు**

**మల్కాపురం:** పంచాయతీ రాజ్ వ్యవస్థ వల్ల ప్రజా సమస్యలు సులభతరంగా పరిష్కారమవుతున్నాయని ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో బుధవారం పంచాయతీ రాజ్ వ్యవస్థ–ప్రజా స్వామ్యం అనే అంశంపై సదస్సు జరిగింది. ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యానికి, ప్రజానాయకత్వానికి పంచాయతీ రాజ్ వ్యవస్థ దోహద పడుతుందన్నారు. స్థానిక అవసరాలు సత్వరం తీరడానికి, స్థానిక వనరుల సద్వినియోగం కావడానికి,అధికార వికేంద్రీకరణకు ఈ వ్యవస్థ ఎంతో అవసరం అని పేర్కొన్నారు. సదస్సులో పంచాయతీ వ్యవస్థపై ప్రసంగించిన విద్యార్థినులకు ఆమె సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Thu, 24 February 2022
https://epaper.sakshi.com/c/66440471

## 25th February 2022:

NSS ETI of Andhra University conducted RCCE project- ETI Training programme for NSS Programme officers of Dr. B. R. Ambedkar University, Srikakulam conducted on 25th February 2022. Dr. Ramachandra Rao garu conducted the programme. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS, participated in the programme as one of the Resource persons.




unicef
ANDHRA UNIVERSITY
NATIONAL SERVICE SCHEME
EMPANELLED TRAINING INSTITUTE (ETI)
In association With
UNICEF, Hyderabad
OFFICERS
On
UNICEF Partnership Project


ANDHRA UNIVERSITY
NATIONAL SERVICE SCHEME
EMPANELLED TRAINING INSTITUTE (ETI)
In association With
UNICEF, Hyderabad
DISTRICT LEVEL TRAINING FOR NSS PROGRAMME
OFFICERS
On
UNICEF Partnership Project






# ముగిసిన ఉత్తరాంధ్ర జాతీయ సేవా పథక శిక్షణ కార్యక్రమాలు:

యూనిసెఫ్ మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథక శిక్షణా కేంద్రం సంయుక్త ఆధ్వర్యం లో ఉత్తరాంధ్ర లోని శ్రీకాకుళం. విజయనగరం. విశాఖపట్నం. ప్రోగ్రాం అధికారుల శిక్షణా కార్యక్రమాలు బుధవారం ముగిసాయి.3 జిల్లాల లోను మొత్తం 150 మంది ప్రోగ్రాం అధికారులు శిక్షణ పొందారు. ప్రోగ్రాం అధికారులు నేర్చుకున్న విషయాలను కళాశాలలోను, సమాజంలోను అమలు చేయడం ప్రారంభించాలి. ఈ శిక్షణా కార్యక్రమాలలో కోవిడ్-19 పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, పౌష్టికాహారం గురించి, ఇమ్యునైజేషన్ గురించి, యోగా గురించి, బాల్యవివాహల వల్ల వచ్చే నష్టాల గురించి, పారిశుద్య , పరిసరాలు పరిశిభ్రత గురించి, నీటి వనరుల నిల్వ, సంరక్షణ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలను శిక్షణ సమన్వయ కర్త డా.పి. రామచంద్రరావు నిర్వహించారు. రిసోర్స్ పర్సన్స్ డా. ఎస్ హరనాథ్, ఆచార్య పి.యస్. దీక్షిత్.ఇ.పి.యస్.భాగ్యలక్ష్మి, మేరీ జోన్స్.యూనిసెఫ్ అధికారులు వ్యవహరించారు.






# ముగిసిన ఉత్తరాంధ్ర జాతీయ సేవా పథక శిక్షణ కార్యక్రమాలు




గాజువాక : (విజయభాను న్యూస్ ): యునిసెఫ్, ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పతక శిక్షణ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రోగ్రాం అధికారుల శిక్షణ కార్యక్రమాలు బుధవారంతో ముగిసాయి. ఇక ప్రోగ్రాం అధికారులు నేర్చుకున్న విషయాలను కళాశాలలలోను, సమాజంలోను అమలు చేయడం ప్రారంభించాలి. ఈ శిక్షణ కార్య క్రమాలలో కొవిడ్-19 పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, పౌష్టికహారం గురించి, ఇమ్యునైజెషన్ గురించి, యోగా గురించి, బాల్య విహాల వల్ల వచ్చే నష్టాల గురించి, పారిశుధ్యం గురించి, పరిసరాల పరిశు భ్రత గురించి , నీటి వనరుల నిల్వ, సంరక్షణ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమాలను శిక్షణ సమన్వయకర్త డాక్టర్. పి. రామచంద్రరావు నిర్వహించారు.

రిసోర్స్ పర్సన్స్ గా డాక్టర్.ఎస్. హరనాథ్, ఆచార్య పి.యస్. దీక్షత్, ఇ.పి.యస్ భాగ్యలక్ష్మి, మేరి జోన్స్, యూనిసెఫ్ అధికారులు వ్యవహా రించారు. 3జిల్లాలకు చెందిన 300మంది అధికారులు శిక్షణ పొందారు.

RNI No : APTEL/2016/68912
POSTAL LICENSE NO; VSP/243/2019-21

న్యూస్ 99
తెలుగు దినపత్రిక

# ముగిసిన ఉత్తరాంధ్ర జాతీయ సేవా పథక శిక్షణ కార్యక్రమాలు




**ములగాడ.న్యూస్99.మార్చి09:**

యూనిసెఫ్ మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథక శిక్షణా కేంద్రం సంయుక్త ఆధ్వర్యం లో ఉత్తరాంధ్ర లోని శ్రీకాకుళం. విజయనగరం. విశాఖపట్నం. ప్రోగ్రాం అధికారుల శిక్షణా కార్యక్రమాలు బుధవారం ముగిసాయి. 3 జిల్లాల లోను మొత్తం 150 మంది ప్రోగ్రాం అధికారులు శిక్షణ పొందారు. ప్రోగ్రాం అధికారులు నేర్చుకున్న విషయాలను కళాశాలలోను, సమాజంలోను అమలు చేయడం ప్రారంభించాలి. ఈ శిక్షణా కార్యక్రమాలలో కోవిడ్-19 పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, పౌష్టికాహారం గురించి, ఇమ్యునైజేషన్ గురించి, యోగా గురించి, బాల్యవివాహల వల్ల వచ్చే నష్టాల గురించి, పారిశు ద్య , పరిసరాలు పరిశుభ్రత గురించి, నీటి వనరుల నిల్వ, సంరక్షణ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలను శిక్షణ సమన్వయ కర్త డా.పి. రామచంద్రరావు నిర్వహించారు. రిసోర్స్ పర్సన్స్ డా. ఎస్ హరనాథ్, ఆచార్య పి.యస్. దీక్షిత్, ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి, మేరీ జోన్స్ , యూనిసెఫ్ అధికారులు వ్యవహరించారు.

## 26th February 2022:

st. Ann's junior college for Girls conducted the inauguration of NSS special camps on 26th February 2022 for the academic year 2021- 22. Father Joseph Reddy garu graced the occasion as chief guest. Sister Gisele, correspondent of the college graced the function as Special invitee. Sister Janice, principal of st Ann's junior college participated in the programme as guest of honour. Miss. E.PS. BHAGYA LAKSHMI, DPO,NSS acted as special invitee. Y. ANASUYA DEVI & V.ANJALI DEVI taken part in the programme as Resource persons. A. Sandhya Rani and N. Nadiya conducted the programme. NSS volunteers and others attended the camps.





# జాతీయ సేవా పథకం అతి పెద్ద యువజన ఉద్యమం:

## ఎన్ ఎస్ ఎస్ అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి...






జాతీయ సేవా పథకం దేశం లోనే అతిపెద్ద యువజన ఉద్యమమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక 61.62 వార్డులలో నిర్వహిస్తున్న సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరాలలో ఆమె ముఖ్య వక్తగా ప్రసంగిస్తూ....

జాతీయ సేవా పథకం లో ప్రస్తుతం 50 లక్షల మంది వాలంటీర్లు దేశ వ్యాప్తంగా ఉన్నారని, వీరంతా అనేక సేవా కార్యక్రమాలలో నిత్యం నిమగ్నం అయి ఉన్నారని అన్నారు. జాతీయ సమైక్యతా శిబిరాల గురించి, రిపబ్లిక్ డీ పెరేడ్ గురించి, జాతీయ సాహసయాత్రల గురించి, జాతీ యువ సమ్మేళనం, జాతీయ యువజన పార్లమెంట్ తదితర కార్యక్రమాల గురించి వివరంగా తెలియజేసారు. అనంతరం యువజనోత్సవాల గురించి వై అనసూయాదేవి ప్రసంగించారు. వాలంటీర్ల కు ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వ, పాటల, పోటీలను పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. వీటికి న్యాయ నిర్ణేతలుగా ప్రోగ్రాం అధికారులు ఎ. సంధ్యారాణి, వి. అంజలీ దేవి వ్యవహరించారు. అనంతరం దేశభక్తి గీతాలను వలంటీర్లు. ఆలపించారు. వీరిని మాడుగుల సెయింట్ ఆన్స్ స్కూలు ప్రతినిధ సిస్టర్ లిమారోల్ లను అభినందించారు. అనంతరం కొవిద్ పై పారిశ్రామిక ప్రాంతంలో వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేశారు,





# ఎన్ఎస్ఎస్ ఓ యువజన ఉద్యమం



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు,విద్యార్థినులు

మల్కాపురం: జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) దేశంలోనే అతిపెద్ద యువజన ఉద్యమమని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో ఆదివారం ప్రత్యేక సేవా శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్‌లో ప్రస్తుతం 50 లక్షల మంది వలంటీర్లు దేశ వ్యాప్తంగా ఉన్నారన్నారు. యువజనోత్సవాల గురించి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి వై.అనసూయాదేవి ప్రసంగించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు అతిథులు జ్ఞాపికలు అందించారు.

సాక్షి Mon, 28 February 2022
https://epaper.sakshi.com/c/66514870

ఈనాడు
epaper.eenadu.net

# సామాజిక సేవలతో ఐక్య భావం

ఆర్కేపురం(సింధియా), న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకం నిర్వహించే శిబిరాల్లో పాల్గొనడం ద్వారా వాలంటీర్లకు సమైక్యత భావం కలుగుతుందని ప్రోగ్రాం అధికారిణి ఈపీఎస్ భాగ్యలక్ష్మి అన్నారు. ఆర్కేపురం సెయింట్‌ఆన్స్ కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడారు. సమాజ హితానికి దోహదపడే అంశాలపై వాలంటీర్లు శిబిరంలో చర్చించారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ పీవోలు వై.అనసూయదేవి, నదియా, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

Date : 28/02/2022 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM CITY ) PageNo : 03